A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 35 మంగళవారం 01 08-2023 ఆగస్టు పేజీలు 4. వేల :4 /



# ఏ బాధ్యతలు అప్పగించినా పని చేస్తా:

**- ఢిల్లీలో బండి సంజయ్**

**నడ్డాకు శాలువా కప్పి సన్మానించిన కరీంనగర్ ఎంపీ**
**తెలంగాణలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్న బండి సంజయ్**
**కేంద్రంలో బీజేపీని మూడోసారి అధికారంలోకి తీసుకు వస్తామని ధీమా**



అధిష్ఠానం తనకు ఏ బాధ్యతలు అప్పగించినా చిత్తశుద్ధితో నిర్వహిస్తానని కరీంనగర్ ఎంపీ, బీజేపీ తెలంగాణ నేత బండి సంజయ్ అన్నారు. సోమవారం ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో భేటీ అయ్యారు. నడ్డాకు శాలువా కప్పి సన్మానించారు. ఈ నెల ప్రారంభంలో బీజేపీ అధ్యక్ష బాధ్యతల నుండి సంజయ్‌ని తప్పించి, కిషన్ రెడ్డికి అప్పగించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత బండి సంజయ్‌కు అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియామకమైన నేపథ్యంలో నేడు పార్టీ సీనియర్ నేత రాధమోహన్ అగర్వాల్‌తో కలిసి నడ్డాను కలిశారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణలో తాను పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. అధిష్ఠానం అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. కేంద్రంలో బీజేపీని మూడోసారి అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు

# గ్రామాల్లో సమగ్ర సర్వేపై దృష్టిపెట్టండి

**- పట్టణాల్లో డిజిటల్ లైబ్రరీల నిర్మాణంపై ఫోకస్ చేయాలి - చేయూత కింద స్వయం ఉపాధిని ప్రోత్సహించాలన్న సీఎం జగన్**

**- పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖపై ఏపీ సీఎం సమీక్ష**

,జూలై31( :
గ్రామాల్లో సమగ్ర సర్వేపై ఫోకస్, పట్టణాల్లో డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అన్నారు. అర్బన్ ప్రాంతాల్లో డిజిటల్ లైబ్రరీలను తీసుకురావాలని ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై సీఎం జగన్ సోమవారం సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. ఇకనుంచి గ్రామాల్లో సమగ్ర సర్వేపై దృష్టిపెట్టాలన్నారు. డిజిటల్ లైబ్రరీల నిర్మాణంపై ఫోకస్ చేయాలని చెప్పారు. ఈ మేరకు ఈ శాఖల ఉన్నతాధికారులను పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో డిజిటల్ లైబ్రరీలు సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తేవాలన్నారు. చేయూత కింద స్వయం ఉపాధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని సీఎం జగన్ సూచించారు. లబ్దిదారులు తొలివిడత డబ్బు అందుకున్నప్పుడే స్వయం ఉపాధి కార్యక్రమానికి అనుసంధానం చేస్తే ఆ మహిళకు పూర్తిస్థాయిలో మేలు జరుగుతుందని సీఎం పేర్కొన్నారు. ఆగస్టు 10న మహిళలకు సున్నావడ్డీ కార్యక్రమం నిర్వహించాలని జగన్ నిర్ణయం తీసుకున్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ కింద చేపట్టే ఉపాధి కార్యక్రమాలపై నిరంతరం సమీక్ష చేయాలన్నారు. వాటి పనితీరుపై మదింపు చేసేందుకు శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు. నివేదికల ఆధారంగా ఆ యూనిట్లు విజయవంతంగా నడిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్వయం ఉపాధి కార్యక్రమాల్లో మహిళలకు చేయూతనిచ్చి నడిపించాలని సీఎం జగన్ భావిస్తున్నారు.

## సీఎం జగన్‌ను కలిసిన మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్

**- తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ తో హెచ్చార్సీ ఛైర్మన్ భేటీ**

**- సీఎం జగన్ కు హెచ్చార్సీ వార్షిక నివేదిక సమర్పణ**

**-పలు అంశాలపై సీఎంతో చర్చ**

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఎం. సీతారామమూర్తి నేడు ఏపీ సీఎం జగన్ ను కలిశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన హెచ్చార్సీ ఛైర్మన్ జస్టిస్ సీతారామమూర్తి సీఎం జగన్ తో భేటీ అయ్యారు. 2022-23 సంవత్సరానికి గాను రూపొందించిన మానవ హక్కుల కమిషన్ వార్షిక నివేదికను సీఎం జగన్ కు అందజేశారు. ఈ భేటీలో హెచ్చార్సీ జ్యుడిషియల్ సభ్యుడు దండే సుబ్రహ్మణ్యం, నాన్ జ్యుడిషియల్ సభ్యుడు డాక్టర్ శ్రీనివాసరావు కూడా ఉన్నారు. ఈ సమావేశంలో సీఎం జగన్ తో మానవ హక్కుల కమిషన్ కార్యవర్గం పలు అంశాలపై చర్చించింది





## నిజామాబాద్ ఐటీ హబ్‌లో కంపెనీని ప్రారంభించాలని కోరిన కవిత

**- హిటాచీ గ్రూప్ సబ్సిడరీ సంస్థ గ్లోబల్ లాజిక్ ప్రతినిధులతో కవిత భేటీ**

**-రవాణా, నీరు, విద్యుత్తు వంటి సౌకర్యాలపై ప్రతినిధులకు వివరించిన ఎమ్మెల్సీ**

**- ఐటీ హబ్ వరకు బస్సులను వేయించే ప్రయత్నం చేస్తానన్న బాజిరెడ్డి**

నిజామాబాద్‌లో ఐటీ కంపెనీని ఏర్పాటు చేయాలని హిటాచీ గ్రూప్ సబ్సిడరీ సంస్థ గ్లోబల్ లాజిక్‌ను బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం కోరారు. కంపెనీ వైస్ ప్రెసిడెంట్ గురు కమకొలను, కంటెంట్ ఇంజినీరింగ్ విభాగం వైస్ ప్రెసిడెంట్ కృష్ణ మోహన్ వీరవల్లి హైదరాబాద్‌లో కవితతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె... త్వరలో నిజామాబాద్ ఐటీ హబ్ ప్రారంభం కానుందని, ఐటీ సంస్థను ఏర్పాటు చేయాలని కోరారు.నిజామాబాద్ ఐటీ హబ్ గురించి చర్చించారు. రవాణా, నీరు, విద్యుత్తు వంటి సౌకర్యాల, శాంతి భద్రతపై కవిత వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... రవాణా సౌకర్యం విషయంలో ఆర్టీసీ బస్సులను ఐటీ హబ్ వరకు వేయించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ... ముందు నిజామాబాద్‌లో తాము కల్పించే ఉద్యోగాల్లో మహిళలకు పెద్దపీట వేస్తామన్నారు. భవిష్యత్తులో తమ కంపెనీని తెలంగాణలో మరిన్ని ప్రాంతాలకు విస్తరింప చేస్తామన్నారు.

## నేడు పల్నాడులోకి లోకేశ్ యువగళం

**-ప్రభంజనం సృష్టిస్తుందన్న టిడిపి నేతలు**

పల్నాడు,జూలై31
పల్నాడు జిల్లాలో యువగళం జన ప్రభంజనం సృష్టించబోతుందని టీడీపీ నేతలు జీవీ. ఆంజనేయులు, ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం పల్నాడులో లోకేశ్ పాదయాత్రఅడుగిడుతోందని అన్నారు. పల్నాడులోకి యువగళం ప్రవేశిస్తుంది. ఉమ్మడి గుంటూరు జిల్లా నేతలు, వేలాది మందితో ఘనస్వాగతం పలుకుతాం. పల్నాడు, గుంటూరు జిల్లాల్లో 7 నియోజకవర్గాల్లో పాదయాత్ర ఉంటుంది. వైసీపీ పాలనలో ప్రాజెక్టులను పడకేయించారు. ప్రాజెక్టులపై టీడీపీ వ్యయం చేసిన దాంట్లో 20 శాతం కూడా ఖర్చు పెట్టలేదు. జగన్ కమిషన్లు దండుకొని బిల్లులను మంజూరు చేశారు. చంద్రబాబు ప్రాజెక్టులపై రూ.68 వేల కోట్లు ఖర్చు పెట్టారు. తుది దశలో ఉన్న ప్రాజెక్టులను కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. మార్గదర్శిపై జగన్ కక్షసాధింపులను తెలుగు వారంతా గమనిస్తున్నారు. మార్గదర్శిపై ఫిర్యాదు చేయాలని ఖాతాదారులపై ఒత్తిడి తెస్తున్నారు. ఎలాంటి ఆధారాలు, ఫిర్యాదు లేకపోయినా రామోజీరావుపై కేసు పెట్టారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టడం.. సీఐడీని వాడుకోవడం ఆనవాయితీ అయిపోయింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించీ సీఐడీని వినియోగిస్తున్నారు. తప్పులు చేస్తున్న అధికారులు భవిష్యత్తులు మూల్యం చెల్లించుకుంటారని నేతలు హెచ్చరించారు.



# స్పందన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు.

## -సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 31:
జగనన్నకు చెబుదాం - స్పందన ఫిర్యాదులను సీరియస్ గా తీసుకొని వితిన్ ఎస్ఎల్ఎ లో ప్రజలు సంతృప్తి చెందే స్థాయిలో పూర్తి చేయాలని నిర్లక్ష్యం చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో కలెక్టరుతోపాటు డిఆర్వో పుల్లయ్య తదితర జిల్లాధికారులు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను వితిన్ ఎస్ఎల్ఎ లో క్లియర్ చేయాలని సంబంధిత నియోజకవర్గాల అధికారులు, మండల అధికారులను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం ఆడిట్ లో ప్రజల అసంతృప్తి కేసులు, రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టికి సారించిపరిశీలించాలన్నారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఎ లో ఉన్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరైన పనులు పూర్తి చేయడంతో పాటు ఇంకా ప్రారంభించని పనులు గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.




ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు
1)నంద్యాల మండలం మునగాల గ్రామ కాపురస్తుడు వెంకటరెడ్డి 2020-2021 సంవత్సరము ఖరీఫ్ సీజన్ లో వరి పంట వేసి విపరీతమైన వానల వలన పంట నష్టం జరిగిందని... ఇందుకు సంబంధించి పంట భీమా నష్ట పరిహారం విడుదల చేసారని కానీ అందులో మా పేర్లు లేవని దయతో అధికారులతో విచారణ జరిపించి మాకు పంట భీమా నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
2)డోన్ మండలానికి చెందిన సుభాషిణి మాతల్లి జయమ్మ 1996 సంవత్సరం లో ఎంపిపి స్కూల్ బనవాసి నందు టీచర్ గా పని చేస్తూ అనారోగ్యం కారణంగా మరణించారనీ... మా నాన్నగారు మా అమ్మ యొక్క పెన్షన్ 2016 వరకు తీసుకొనే వాడు కానీ నన్ను పట్టించుకోలేదని... నేను బంధువుల సహాయంతో %హీూ.దీవ‌స% వరకు చదువుకున్నానని నాకు కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇప్పించి నాకు జీవనోపాధిని కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
3)రుద్రవరం మండలం గుండంపాడు గ్రామ వాస్తవ్యురాలు నాగపుల్లమ్మ భర్త చంద్రహాస్ కు గ్రామం లో సర్వే నంబర్ 175/2 నందు 4.50 విస్తీర్ణం గల పొలము ప్రభుత్వం వారు మాకు ఇచ్చారని.... ఇందుకు సంబంధించి ఆన్లైన్ పాస్ బుక్ కూడా ఉందని... అయితే కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా పంట వేయనీయకుండ మా పొలాన్ని ఆక్రమించుకున్నారని... మాకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
ఇంకా ఈ కార్యక్రమంలో 232 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్-ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, ఇతర జిల్లాధికారులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించండి.

## - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 31:
ప్రజలందరిలో దేశభక్తి భావాలు రేకత్తించే విధంగా పంద్రాగస్టు వేడుకలు ఘనంగా పెద్ద ఎత్తున చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో పంద్రాగస్టు వేడుకల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటినుండే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షపాతాన్ని దృష్టిలో ఉంచుకొని మైదానాన్ని ఆకర్షణీయమైన రీతిలో తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, సాయుధ దళాల మార్చ్ ఫాస్ట్, వేదిక, బ్యాక్ డ్రాప్, విఐపి సీటింగ్ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక చొరవ చూపాలని ఆర్డీఓ, పోలీసు అధికారులను ఆదేశించారు. దేశభక్తి ఉట్టిపడేలా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిఇఓను కలెక్టర్ ఆదేశించారు.
నవరత్నాల అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వ్యవసాయం, డిఆర్డిఏ, హౌసింగ్, వైద్యం, డ్వామా తదితర అన్ని సంక్షేమ శాఖలు అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అలాగే ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా అభివృద్ధిపై విఐపి సందేశ బుక్ లెట్ ను సిద్ధం చేయాలని డిఐపిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఆగస్టు 15వ తేదీ నిర్వహించే స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రతి అధికారి తమ కార్యాలయం సిబ్బందితో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. గత స్వాతంత్ర, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తలెత్తిన సూక్ష్మలోపాలను సైతం దృష్టిలో ఉంచుకొని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా వేడుకల నిర్వహణపై సీరియస్ గా తీసుకోవాలని జిల్లాధికారులను ఆదేశించారు. వేడుకల నిర్వహణకు సంబంధించి అధికారులకు అప్పగించిన విధులను చివరి వరకు వుండకుండా ముందస్తుగా ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆహ్వాన పత్రికలను ప్రోటోకాల్ ప్రకారం ముందుగానే పంపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను ఆదేశించారు. అత్యంత ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాల జారీకి ఈ నెల 10వ తేదీలోగా జాబితా పంపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి ఇతర జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదులను విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.

జిల్లా ఎస్పీ. కె.రఘువీర్ రెడ్డి
ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 31:
నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి 125 ఫిర్యాదులను స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ గారు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు .
చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ,స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ,స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు.
స్పందన ఫిర్యాదులలో ఎక్కువగా సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు,అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్ధలు,ఉధ్యోగం ఇప్పిస్తానీ మోసాలు మొదలగునవి ఉన్నాయి.
ఫిర్యాదులలో కొన్ని ........
1). నంద్యాల పట్టణం వెంకటాచలం కాలనీలోని షేక్ సమ్మద్ గారి భార్య షాహిన ఇంటిని 5 లక్షలు ఇచ్చి




06 నెలలలో ఖాళీ చేయునట్లుగా అగ్రిమెంట్ చేయించుకున్నాను. మరలా వారి అవసరాల నిమిత్తం ఒక లక్ష అప్పుగా ఇచ్చాను. ఇప్పుడు ఆరు నెలలు దాటిన ఇల్లు ఖాళీ చేయకుండా నేను వడ్డీకి ఇచ్చిన లక్ష ఇవ్వకుండా ఉన్నారని నాకు న్యాయం చేయండి అని నంద్యాల వెంకటాచలం కాలనీకి చెందిన షేక్. అహ్మద్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.
2). నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చిన్న భోజనం గ్రామంలో మా పూర్వీకుల నుండి మా అనుభవంలో ఉన్న భూమికి సంబందించి వై. భారతి %ఔ/శీ% ఓబుల్ రెడ్డి మా భూమికి నకిలీ పత్రాలు సృష్టించి ఆంధ్ర బ్యాంకులో రెండు లక్షల రూపాయలు తీసుకున్నారు. ఆ డబ్బులను కట్టమని అడగగా మమ్మల్ని వారు నానా దుర్భాషలాడి మా ఇంటి దగ్గరికి వస్తే చంపుతామని బెదిరిస్తున్నారని న్నకు న్యాయం చేయండి అని చిన్న భోజనం గ్రామానికి చెందిన రామ పుల్లన్న గారు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.
3). నేను చాబోలి గ్రామ పంచాయితీ ఏరియాలో 50 సెంట్ల భూమిని విక్రయ దస్తావేజు ద్వారా కొనుగోలు చేసినాను. నాకు అమ్మిన వ్యక్తి షేక్ మహమ్మద్ నాకు తెలియకుండా నా భూమిలో 03 సెంట్ల భూమిని షేక్.హుస్సేన్ బి కి అమ్మినాడు. ఎందుకు ఇలా చేసావని అడగగా ఆ అమ్మిన అగ్రిమెంట్ ను రద్దు పరుచుకుంటానని చెప్పాడు. కానీ రీసర్వే జరుగుతున్న సమయంలో మూడు సెంట్లు కొన్నవారు షేక్.హుస్సేన్ బి మరి కొంత మంది వ్యక్తులు నా పొలం దగ్గరికి వచ్చి నన్ను తిట్టి నా పైన దాడి చేయడానికి ప్రయత్నించగా నేను అక్కడి నుంచి పారిపోయాను. కావున నాకు న్యాయం చేయండి అని షేక్. జైలాన్ భాష గారు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.
నంద్యాల జిల్లా ఎస్పీ స్పందకు వచ్చిన ఫిర్యాదిదారులకు ఓంకారం ధేవస్థానం వారిచే భోజన వసతి ఏర్పాటు చేసినారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ వెంకట రాముడు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి జె.వి సంతోష్ , తాలూకా యుపిఎస్ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు గారు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై మౌళి గారు పాల్గొన్నారు.

# నంద్యాల టీడీపీ అభ్యర్థిగా బరిలో ఉంటా......

## - భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 31:



వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నంద్యాల టిడిపి అభ్యర్థిగా బరిలో ఉంటానని టిడిపి యువ నాయకులు భూమా జగత్ విద్యార్థి తెలిపారు. సోమవారం నంద్యాల పట్టణంలోని తన నివాసములో అత్యంత ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి నిర్వహించారు. 2024 ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి గా బరిలోకి దిగనున్నట్లు తెలిపిన విఖ్యాత్ రెడ్డి. తన తండ్రి భూమా నాగిరెడ్డి ఎంఎల్ఏ గా ఉంటూ ప్రాణాలు వదిలిన నంద్యాలను వదిలే ప్రసక్తే లేదని అన్నారు. అధిష్టానం అశీసులు తనకే ఉన్నాయని యువనేత నారా లోకేష్ బాబు ప్రోత్సహం తో తాను ఎన్నికలలో పోటీ చేస్తానన్నారు. రేపు జరగబోయే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. భూమా నాగిరెడ్డి ఎక్కడైతే ప్రాణాలు వదిలాడో అక్కడ నుండి ఆయన కొడుకుగా నా రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తానని అన్నారు. గత నాలుగు రోజులుగా జరగుతున్న ప్రచారం పై వివరణ ఇస్తూ తన సోదరి భూమా అఖిలప్రియ ను ఆళ్లగడ్డ నియోజకవర్గం మీద దృష్టి పెట్టాలని ఉద్దేశముతో చెప్పారే తప్ప తనను నంద్యాల నియోజకవర్గం ములో తిరగొద్దని చెప్ప లేదన్నారు. అరునురైనా మా నాన్న ఆశయం కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలన్నారు. నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి గా చేయడము ఒక్కటే మన ధ్యేయం గా ఉండాలని అన్నారు. పార్టీ మినీ మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకొని వెళ్లాలని అన్నారు. త్వరలో ప్రతి వార్డును ప్రతి గ్రామాన్ని పర్యటిస్తానని తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు భూమా కుటుంబ అభిమానులకు ఎల్లపుడు అండగా ఉంటానని అన్నారు

# కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 31:




భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నంద్యాల కలెక్టర్ ఆఫీస్ ముందు కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క ధర్నాకు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు అధ్యక్షత వహించి నడిపించారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి టి రమేష్ కుమార్ , సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏసురత్నం గారు, జిల్లా నాయకులు కె.ఎం.డి గౌస్, ఎస్ మస్తాన్వలి, రత్నమయ్య, నక్కి శ్రీకాంత్, అలాగే సిపిఎం పార్టీ నాయకులు డి లక్ష్మణ్, రామచంద్రుడు ,బాల వెంకట్ ,రామరాజు గారు తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ లాభదాయకం కాదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నితియానంద రాయి ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యులకు రాతపూర్వకంగా చెప్పాడు, కారణము స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా అధ్యయనం చేసి నివేదిక ఇచ్చిందని అందువల్ల కడప ఉక్కు పరిశ్రమ స్థాపించడం సాధ్యం కాదని బిజెపి ప్రభుత్వం ప్రకటించడం సిగ్గుచేటు ,రాష్ట్ర విభజన నేపథ్యంలో కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని పార్లమెంట్ సాక్షిగా చెప్పిన ప్రభుత్వం నేడు మాట మార్చడం పద్ధతి కాదని వారు అన్నారు, బిజెపి రాష్ట్ర శాఖ కూడా రాయలసీమ డిక్లరేషన్ పేరుతో రాయలసీమకు ఉక్కు ఫ్యాక్టరీ సాధిస్తామని చెప్పారు, ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయకుండా రాయలసీమ నిరుద్యోగ యువతను వారి ఆశలను కేంద్ర బిజెపి ప్రభుత్వం నాశనం చేసిందని అన్నారు, బిజెపి పార్టీకి మద్దతిస్తున్నటువంటి రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష టిడిపి పార్టీ, బిజెపి మద్దతుతో నడుస్తున్న జనసేన పార్టీలు ప్రశ్నించడంలో పూర్తిగా విఫలమయ్యాయని వారు అన్నారు ,2007లో బ్రాహ్మిని స్టీల్ పరిశ్రమకు అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేశారు, 2018లో చంద్రబాబు నాయుడు రాయలసీమ స్టీల్ అథారిటీ కార్పొరేషన్ పేరుతో శంకుస్థాపన చేశాడు, 2019లో హైగ్రేడ్ స్టీల్ ప్లాంట్ పేరుతో ఒకసారి ,2023లో జెఎస్డబ్ల్యు కంపెనీ పేరుతో మరోసారి జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు, ప్రభుత్వానికి లాభదాయకం కానీ కడప ఉక్కు పరిశ్రమ ప్రైవేటు కంపెనీలకు ఎలా లాభదాయకమవుతుంది, విభజన చట్టం ప్రకారము కడపలో ఉక్కు పరిశ్రమ ,అనంతపురంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం ,బీహెచ్ఈఎల్ టెక్స్టైల్ పార్కులు, కర్నూల్లో 400 కోట్లతో రైల్వే కోచ్ నిర్మాణ పరిశ్రమ ,నంద్యాలలో డోన్ లో మైనింగ్ ఇన్స్టిట్యూషన్ ,తిరుపతిలో కండలేరు ప్రాజెక్టు ,లాంటివి విభజన చట్టంలో ఉన్న, పది సంవత్సరాలు పూర్తయిన ఒక్క హామీ కూడా అమలు కాలేదు ,దీని అంతటికి కారణం కేంద్ర బిజెపి ప్రభుత్వం యొక్క విధానాలే కావున వెంటనే ప్రభుత్వ ఆధ్వరంలోనే కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి దానికి గనులు కేటాయించి రాయలసీమ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిపిఎం పార్టీగా కోరుతున్నాము, లేని పక్షంలో ఉక్కు పరిశ్రమ సాధించేంతవరకు పోరాటం కొనసాగిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు నిరంజన్, భాస్కర్ ,మార్కు, సుబ్బారావు , కృష్ణా ,హరి, సాయి తదితరులు పాల్గొన్నారు

# బైర్లూటి గిరిజనులకు పక్కా గృహాలు మంజూరు చేయండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 31:
ఆత్మకూరు మండలం బైలుటి చెంచుగూడెం లో సుమారు 275 కుటుంబాలు అనేక సంవత్సరాల నుండి జీవిస్తున్నారు. గతంలో కేవలం 60 కుటుంబాలకు మాత్రమే ఆర్ డి టి ద్వారా పక్కా గృహాలు మంజూరు చేశారు. అవి కూడా చాలా సంవత్సరాలు కావడం వల్ల కూలిపోయి గిరిజనులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో మా గిరిజన కుటుంబ సభ్యులందరికీ పక్కా గృహాలు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ నాయకుల సహకారంతో మరియు గూడెం సర్పంచ్ సహకారంతో గిరిజన మహిళలు నేడు జరిగిన స్పందన కార్యక్రమానికి విచ్చేసి జిల్లా కలెక్టర్ ని కలసి సమస్య పరిష్కారం చేయమని కోరగా అందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే హౌసింగ్ ఈ ఈ గారితో మాట్లాడే వెంటనే 100 కుటుంబాలకు పక్కా గృహాలు మంజూరు చేస్తున్నామని, గృహ నిర్మాణం కోసం అవసరమైన కడ్డీలు,సిమెంట్ ,ఇసుక వారం రోజుల్లో గల అందరికీ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఏసురత్నం, టి .రామచంద్రుడు, రత్నమయ్య బాల వెంకట్ గిరిజన గూడెం సర్పంచ్ శ్రీమతి సత్యవతమ్మ గారు, పొదుపు మహిళా లీడర్ మరో 80 మందిమహిళలు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్ పనిచేయడం లేదు కావున లబ్ధిదారుల ఫేషియల్ యాప్ నుండి మినహాయించాలి

### .- ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 31:
సోమవారం అంగన్వాడి సమస్యల పరిష్కరించాలని నంద్యాల కలెక్టర్ కార్యాలయం లో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి,సేబారాణి ఎం, నిర్మలమ్మ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వీ, బలవేంకట్ అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు డి, నిర్మలమ్మ నాగరాణి, సునీత, సరస్వతి, రమణమ్మ, వసంత, లక్ష్మి రామేశ్వరి, చంద్రకళ, వరలక్ష్మి మల్లేశ్వరి, లక్ష్మినారాయణమ్మ శారద లతో కలిసి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

అంగన్వాడి సెంటర్స్ లో వివిధ యాప్ల ప్రభావం వల్ల టెన్షన్స్ వల్ల ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ అనారోగ్య సమస్యలతో ఉన్నటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం నాణ్యతలేని సెల్ ఫోన్స్ ఇవ్వడం వాటి ద్వారా ఏ వర్కు చేయలేక ఇబ్బందికరంగా ఉంది. చంటి పిల్లలను అంగన్వాడి సెంటర్ కు తీసుకురావడం కూడా సమస్యగా ఉన్నప్పటికీ ఆ పిల్లలను సెంటర్ కు తీసుకొచ్చుకుంటున్నాము మధ్యలో పిల్లోడు ఏడ్చి ఇంటికి వెళ్ళిపోతున్న పరిస్థితులు కూడా ఉన్నాయి ఒక్కొక్క పిల్లోడు వాళ్ళ తల్లిదండ్రులు ఆలస్యంగా పంపించి ఆ పిల్లవాడికి ఎందుకని భోజనం పెట్టరు అని తల్లిదండ్రులు కోప్పడే పరిస్థితిలు ఉన్నాయి వారందరినీ ఇటువంటి సమయంలో లబ్ధిదారుల ఫేషియల్ యాప్ ను మీరు తీసుకొచ్చారు దీనివల్ల లబ్ధిదారులను సరైన సమయంలో పిలుచుకొని వారికి ఆహారాన్ని పంపిణీ చేయడం కష్టతర పరిస్థితులు ఉన్నాయి మరోవైపు ప్రభుత్వం ఇచ్చినటువంటి సెల్ ఫోన్స్ సరిగ్గా పని చేయకపోవడం ఒక సమస్యగా ఉంది ఇటువంటి సమయంలో లబ్ధిదారులను ఎక్కువసేపు సెంటర్లో ఉంచడం సాధ్యం కాదు వారు వివిధ రకాల పనుల మీద ఉంటారు వారిని సెంటర్లో వేచి ఉండమని చెబితే వారు ఉండే పరిస్థితి లేదు ఇప్పటికే ఆహారాన్ని ఏదైనా పంపిణీ చేయడానికి లబ్ధిదారులను రమ్మంటే వచ్చిన వెంటనే ఇచ్చేయండి మేము మీ ఫోటో కోసం వేచివుండలేమని వెళ్తామనే పద్ధతుల్లో లబ్ధిదారులు మాపై కోప్పడే పరిస్థితి ఉంది కావున ఈ విషయంలో ఈ పని చేయని ఫోన్లతో లబ్ధిదారులను ఫేస్ అటెండెన్స్ తీసుకోవాలంటే చాలా ఇబ్బందికర పరిస్థితి కావున దయచేసి మాకు లబ్ధిదారుల ఫేషియల్ యాప్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుచున్నాము. అంగన్వాడి సెంటర్స్ కు పంపిణీ చేయాల్సిన బియ్యం,నూనె,కంది బేడలు నిలిపి వేసి మండల కేంద్రాల వద్దనే మీరే తీసుకోవాలని చెప్పుతున్నారు. ఒక్కొక్క సారీ ట్రాన్స్పోర్ట్ ఆటో ఖర్చుల క్రింద 500/-రూ ల నుండి 1000/- రూ.ల ఖర్చులు భరించలేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాము కావున స్టోర్ డీలర్స్ ను నేరుగా అంగనవాడి సెంటర్లకు బియ్యము నూనె కందిబేలు సప్లై చేసేలా చర్యలు తీసుకోవాలి గతంలో ఈ సమస్యపై మీ దృష్టికి తెచ్చినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు కావున స్టోర్ డీలర్సే అంగన్వాడి సెంటర్లకు సరుకులు పంపిణీ చేసేలా తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము ప్రాజెక్టుల మార్పుల పేరుమీద బండి ఆత్మకూరు మహానంది సెక్టార్లను ఆత్మకూరు ప్రాజెక్టులో




కలిపారు గతంలో నంద్యాల సెక్టార్ కింద ఉన్నటువంటి ఈ రెండు మండలాలు ఆత్మకూరులో కలపడం ద్వారా 50 కిలోమీటర్లు దూరమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి ఉంది ప్రాజెక్టుల పేరు మీద ప్రతినెల రెండుసార్లు సార్లు ప్రాజెక్టు వారీగా సమావేశాలు నిర్వహించడం ద్వారా వ్యయ ప్రయాస పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటావన్నారు కావున ఐసిడిఎస్ అధికారులను మహానంది బండి ఆత్మకూరు మండలాలకు కలిపి సపరేట్గా నంద్యాల్లోనే సమావేశం నిర్వహించేలాగా చర్యలు తీసుకునేలా ఆదేశించాలని కోరుతున్నాము.

# మధ్యాహ్న భోజన పథకంనకు బడ్జెట్ పెంచాలి. -సిఐటియు డిమాండ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 31:
20 సంవత్సరముల నుండి మధ్యాహ్న భోజనం పథకంలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలని ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని 12 నెలలకు వేతనాలు ఇవ్వాలని మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జర్ పెంచాలని సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షులు వి యేసు రత్నం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బాల వెంకట్ మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి గ్రేసమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించాలని ప్రవేటు సంస్థలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అప్పగించరాదని మౌలిక సదుపాయాలైనటువంటి మంచినీరు వంట షెడ్డు వంట పాత్రలు గ్యాస్ స్టవ్ ప్రభుత్వమే ఇవ్వాలని సంవత్సరానికి రెండు జతల యూనిఫారం మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు గౌరవ వేతనం పేరుతో కేవలం 3000 రూపాయలు ఇచ్చి వారి శ్రమను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దోచుకుంటుందని వారు అన్నారు కనీస వేతనం మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇచ్చి రాజకీయ వేధింపులు తొలగింపులు లేకుండా చూడాలని వారు కోరారు. రాగి జావ తయారు చేయడానికి వంట పాత్రలు ప్రభుత్వమే ఇవ్వాలని వారు కోరారు.
నేడు కూరగాయలు ఆకుకూర ధరలు విపరీతంగా పెరిగాయని పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని వారు కోరారు పాడైపోయిన కోడిగుడ్లు సరఫరా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారి కాంట్రాక్టర్ను బ్లాక్ లిస్టులో పెట్టాలని వారు కోరారు గోరుముద్ద తినని పిల్లలకు గుడ్డు చిక్కి



ఇవ్వాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వేతనాలు పెంచాలని వారు కోరారు అనంతరము డి ఈ ఓ వెంకటరామిరెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగినది.
ఈ కార్యక్రమంలో పాణ్యం మండల సిఐటి యుకార్యదర్శి భాస్కర్ మధ్యాహ్న భోజన కార్మికులు నాగేశ్వరమ్మ రుక్మిణి ముబారక్ బి అహమ్మద్ బి సురేంద్ర వెంకటేశ్వర నాయక్ రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను ఉచితంగా ఇవ్వాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 31:
నంద్యాల పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పద్మావతి నగర్ సర్కిల్ వద్ద నిరసన ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు %ూ.వీ.ణ%.రఫీ మాట్లాడుతూ
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని తెలిపారు జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తీసివేయడం జరిగిందని తెలిపారు తక్షణమే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యధావిధిగా మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని తెలిపారు.

ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఉచితంగా ఇవ్వాలని, కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీల ఫీజుల దోపిడీని అరికట్టాలని %ాణాఖ% జిల్లా అధ్యక్షులు %ూ.వీ.ణ%.రఫీ
ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 439 ప్రభుత్వ, 131 ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులలో నూటికి 70 శాతం మంది %ాజ, ూ, దీజ%, మైనార్టీ విద్యార్థులేనని, ఈ కాలేజీల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, ల్యాబ్, లైబ్రరీ, తరగతి గదుల కొరత, లెక్చరర్ల లేమి వంటి సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఉచితంగా ఇవ్వలేమని చేతులెట్టేసిందని విమర్శించారు. ఇంటర్ బోర్డులో ఉన్న 126 కోట్లను నాడు నేడు పనులకు , జగనన్న ఆణిముత్యాలకు దారి మళ్ళించిన ప్రభుత్వం కేవలం 16 కోట్లతో ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇవ్వొచ్చని, కాని ప్రభుత్వానికి మాత్రం చేతులు రావడం లేదని అన్నారు. గత సంవత్సరం ప్రతిష్టాత్మకంగా 292 హై స్కూల్స్ లో తీసుకువచ్చిన హై స్కూల్ ప్లస్ (ఇంటర్) విద్య అట్టర్ ఫ్లాఫ్ అయ్యిందని అన్నారు. బుక్స్, ల్యాబ్, లెక్చరర్స్ లేక 70 శాతం మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని అన్నారు. 100 హై స్కూల్ ప్లస్ లో జీరో శాతం వచ్చిందని అన్నారు. దీని నుండి గుణపాఠాలు తీసుకుని ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నారాయణ, శ్రీ చైతన్య, భాష్యం, %ూ=% వంటి కార్పొరేట్, ప్రయివేట్ కాలేజీలు %జీజుజు, చీజుజు% పేరుతో లక్షల రూపాయలు దోచుకుంటున్నాయని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రమాణాలు పాటించకుండా, గుర్తింపు లేకుండా, అనధికారికంగా కాలేజీలు, హాస్టల్స్ నిర్వహిస్తున్నా విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్,ప్రైవేట్ కాలేజీల ఫీజుల దోపిడీని అరికట్టాలని రఫీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు పట్టణ అధ్యక్షులు షైక్. సాజిత్ ప్రధాన కార్యదర్శి వినోద్ ,పి డి ఎస్ యు నాయకులు కిరణ్,నవీన్,రవి,నాయక్,గిరి,హరి,వంశీ, మొదలైన వారు పాల్గొన్నారు

# అలగనూరు రిజర్వాయర్ పునరుద్ధరణకై సాగునీటి శాఖ ప్రతిపాదనలకు మోక్షం ఎప్పుడో.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 31:
అలగనూరు రిజర్వాయర్ మట్టి కట్టలు పాక్షికంగా కుంగడం 2017 లో మొదలై, 2019 వ సంవత్సరం నాటికి ఒక చుక్క నీటిని నిల్వ ఉంచడానికి లేని పరిస్థితిపై తక్షణం స్పందించి, అలగనూరు రిజర్వాయర్ ను పునరుద్ధరణ చేపట్టాలని ప్రభుత్వానికి రాయలసీమ సాగునీటి సాధన సమితి మరొక్కసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అలగనూరు రిజర్వాయర్ పునరుద్ధరణ విషయమై రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి నేతృత్వంలో సమితి కార్యవర్గ సభ్యులు సోమవారం కె.సి.కెనాల్ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసారు.
అలగనూరు రిజర్వాయర్ వాస్తవ పరిస్థితిని తెలుసుకోవడానికి గత సంవత్సరం నవంబరులో సమితి ఆద్వర్యంలో రిజర్వాయర్ ని సందర్శించామని, రిజర్వాయర్ పునరుద్ధరణకు డిసెంబర్ 1, 2022 న రాయలసీమ సాగునీటి సాధన సమితి, సాగు నీటి శాఖ ద్వారా ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని వారు డి.ఇ.కి వివరించారు.
రిజర్వాయర్ పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాధనలను ప్రభుత్వానికి పంపినందుకు మరియు ఈ ప్రతిపాదనల విషయంను 8.2.2023 మరియు 20.2.2023 న లేఖల ద్వారా సాగునీటి శాఖ రాయలసీమ సాగునీటి సాధన సమితికి సమాచారం అందచేసినందుకు సాగునీటి శాఖ అధికారులకు సమితి కార్యవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపి, ప్రస్తుత పురోగతి గురించి వివరాలను అడిగారు.
రిజర్వాయర్ మరమ్మత్తులకు సంబంధించి పాలనా పరమైన అనుమతులు ఇంకా రాలేదని, అనుమతులు రాగానే పనులు చేపడుతామని డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ సమితి సభ్యులకు తెలిపారని సభ్యులు వివరించారు.
ప్రతిపాదనలు పంపామని సాగునీటి సాధన సమితికి లేఖలు పంపిన ఆరునెలల తరువాత కూడా అలగనూరు రిజర్వాయర్ పునరుద్ధరణ పనులకు




ప్రభుత్వం నుండి ఇంకా అనుమతులురాలేదన్న సమాచారంపైన సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు.
సభ్యులు తమ ఆందోళనను వ్యక్తపరుస్తూనే, అలగనూరు పునరుద్ధరణ సత్వరం చేపట్టాలని మరొక్కసారి నంద్యాల సాగునీటి శాఖ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, మహేశ్వరరెడ్డి, కొమ్మా శ్రీహరి, భాస్కర్ రెడ్డి, శివరామిరెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డి, క్రిష్ణమోహన్ రెడ్డి, సుధాకర్ రావు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు గ్యారంటీ టీడీపీ కార్యక్రమాన్ని నిర్వహించిన భూమా.

ఆంధ్ర ప్రగతి గోస్పాడు జూలై 31:
ఈరోజు గోస్పాడు మండలం సాంబవరం గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో నంద్యాల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ టిడిపి ప్రభుత్వం వస్తానే నెరవేరుస్తామని ప్రతి ఒక్కరిని పలకరిస్తూ హామీలు చెప్పడం



జరిగింది. అంతేకాకుండా ఎక్కడికి వెళ్లినా కూడా రోడ్ల సౌకర్యాలు గాని,నీటి సౌకర్యాలు గాని లేవని అలాగే ప్రజలపై నిత్యావసర సరుకుల రేట్లు,కూరగాయల రేట్లు భారీగా పెరిగాయని,ప్రజలపై పన్నుల భారం అధికంగా ఉందని కాబట్టి తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి చంద్రబాబునాయుడుని గెలిపించుకొని మన సౌకర్యాలను నెరవేర్చుకుందాం, విద్యాపరంగా ఆర్థిక పరంగా అభివృద్ధి చేసుకుందాం,మన వంతు భాగంగా మన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు గారితో కలిసి వారి సూచనలు తీసుకొని బాగు చేసుకుందాం.అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకుడు సోమ శ్రీనివాస రెడ్డి (మద్దిలేటి రెడ్డి), శిరన్న %వీ%.కృష్ణాపురం బాలీశ్వర్ రెడ్డి,చింతకుంట్ల జయసింహారెడ్డి, అధినాయణ, గోస్పాడు,నంద్యాల మండలం తెలుగు యువత అధ్యక్షుడు సోమ కుమార్ రెడ్డి ,గోస్పాడు మండల ఐటీడీపీ అధ్యక్షుడు వై.నాగార్జున రెడ్డి, రాంపల్లె రామిరెడ్డి, మహబూబ్ వలి, గోవింద రెడ్డి,లక్ష్మీ రెడ్డి,చలపతి,రవి కుమార్ చౌదరి,అమిదెలా చందు,మహేంద్ర రెడ్డి, ముడిమెల భాస్కర్ రెడ్డి,పెద్దకొట్టాల కొండా రెడ్డి,అయ్యలూరు అలీ, బాబా, నెహ్రునగర్ కొండా రెడ్డి,మరియు గ్రామ ప్రజలు,టీడీపీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# తగ్గని టమోటా ,మిరప కూరగాయల రేట్లు... భారం మోయలేకున్న వినియోగదారులు.

ఆంధ్ర ప్రగతి రుద్రవరం జులై 31:
టమోటా పచ్చిమిర్చి ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయి. సోమవారం రుద్రవరం సంత మార్కెట్లో కిలోటమోటా ధర రూ200నుంచి 250 వరకు పచ్చిమిర్చి కిలోరూ 100 నుంచి రూ 120 ధరలు ఇతర కూరగాయలు రూ 100 ధరపలుకుతుండడంతో వినియోగదారులు వాటిని కొనుగోలు చేయలేక బెంబేలు ఎత్తుతున్నారు. కూరగాయల ధరలు విపరీతంగా పెరగడంతో వాటిని కొనుగోలు చేయడానికి కూడా వినియోగదారులు రాక సంత మార్కెట్ వేలవేల పోతుంది. గత వారము టమోటా రూ 150, వు పచ్చిమిర్చి రూ 100 పలికిన రేట్లు ఈ వారము ఎక్కువ కావడంతో వినియోగదారులు కొనలేని పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాలు తక్కువగా కురవడంతో రైతులు ఎక్కువ చోట్ల కూరగాయలు పండించకపోవడంతో ధరలు విపరీతంగా పెరిగాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు. అధికారులు స్పందించి టమోటా ధరలను తగ్గించే లాగున చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# పద్మావతి నగర్ సొసైటీలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 31 :
సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ సొసైటీ స్థలాలలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో పేదలు జెండాలు బాతి గుడిసెలు వేసి తొలగించిన జీవో నెంబర్703.704 లో పేదలకు పట్టాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ మన్జీర్ జిలాని సామాన్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు ఏఐటీయూసీ గోస్పాడు మండల కార్యదర్శి సుబ్బయ్య సిపిఐ నాయకులు హుస్సేన్సా మా భాష తెలిపారు.

అనంతరం పై నాయకులు మాట్లాడుతూ 2012లో సిపిఐ ఆధ్వర్యంలో కాలువ పోరంబోకు సర్వే నెంబర్ 703.704. కబ్జాలకు గురి అవుతుందని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జెండాలు బాతిల గుడిసెలు వేసుకోవడం జరిగింది కానీ ఆనాడు ఉన్న ఆర్డీవో గారు ఎమ్మార్వో గారు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఆ స్థలాన్ని పేదలకు ఇవ్వనీకి కుదరదని అన్నారు కానీ ఇప్పుడు ఆ స్థలం కబ్జాలకు గురి అయ్యి పట్టాలు పుట్టించి విక్రయించడం జరుగుతుంది దీనిపైన సమగ్ర విచారణ జరిపించి పేదలకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు పద్మావతి నగర్ సొసైటీలో అనేక అవకతవకలు మార్పులు చేర్పులు జరుగుతున్నవి వాటిపైన కూడా సమగ్ర విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని తెలియజేయడం జరిగింది.



# సచివాలయానికి తాళం వేసిన గ్రామస్తులు.

### - కుక్కల బెడద నుండి గ్రామాన్ని కాపాడండి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జూలై 31:
నంద్యాల మండలం పరిధిలో ఉన్న రాయమాల్పురం గ్రామంలోగత నెల రోజుల నుండి గ్రామంలో కుక్కల బెడద నుండి కాపాడండి అని గ్రామ సచివాలయాలు చుట్టూ తిరుగుతున్న పట్టించుకోని గ్రామ సచివాలయ సిబ్బంది గత వారం కిందట గ్రామానికి వచ్చిన అతిథులను కూడా కర్చడంతో గ్రామానికి రావాలంటే భయపడుతున్న ఇతర గ్రామస్తులు గ్రామంలో పిల్లలను బడికి పంపించాలన్న తల్లిదండ్రులు దగ్గరుండి పాఠశాలకు వదిలేసి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని గ్రామంలో దాదాపు వ్యవసాయంపై ఆధారపడి జీవించే కుటుంబాలే గ్రామంలో చాలామంది పిల్లలను కరవడంతో ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని సచివాలయఅధికారులపై ఒక్కసారిగా గ్రామంలో ఉన్న మహిళలందరూ కలిసి సచివాలయానికి తాళం వేశారు సచివాలయ కార్యాలయంలో ఉన్న కొంతమంది సిబ్బంది లోపలనే ఉండడంతో పెద్దల సమక్షంలో తాళం తీశారు.

# భక్తులు సమర్పించే కానుకలు దుర్వినియోగం.



ఆంధ్ర ప్రగతి మహానంది జులై 31:

మహానంది దేవస్థానంలో భక్తులు సమర్పించే కానుకలు దుర్వినియోగం అవుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం. గత శుక్రవారం శంకర్చన సందర్భంగా తెలంగాణకు చెందిన ఓ భక్తుడు పలువురి అర్చకులకు శంఖం, శంకం పీఠం బియ్యం ఇతర వస్తువులను విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు సర్క్యులర్ విడుదల ప్రకారం ఆలయంలో భక్తులు కానుకల రూపంలో మరి ఏదైనా వస్తువుల రూపన భక్తులు సమర్పించిన వాటిని తిరిగి ఆలయానికి సంబంధించిన రిజిస్టర్లు నమోదు చేసి ఆలయ ఖాతాలో జమ చేయాల్సి ఉంటుందని సర్క్యులర్ లో పేర్కొన్నట్లు తెలుస్తుంది. కానీ ఆ సర్క్యులర్ బయట పెట్టకపోవడం విశేషం. ఆలయ అధికారులు మరియు పాలకమండలి చైర్మన్ మరియు సభ్యుల ముందు దాతలు కానుకలు మరియు ఇతర వస్తువులు గత శుక్రవారం దానం చేసిన వాటికి సంబంధించి నేటికీ కూడా ఆలయ ఖాతాలో జమ కాలేదని నవగ్రహాల వద్ద భక్తులు గత శనివారం సమర్పించిన వాటి వివరాలు కూడా అధికారులు సేకరించి ఆలయ ఖాతాలో జమ చేయకపోవడం వివాదాస్పదంగా మారినట్టు తెలుస్తుంది. సాధారణంగా భక్తులు శని రాహు కేతు దోస నివారణ కొరకు నువ్వులు నల్ల రంగు వస్త్రం ఉప్పు తదితర వాటిని అయ్యావార్లకు సమర్పిస్తూ ఉంటారు. ఇవి ప్రత్యక్షంగా తీసుకుంటే అయ్యావార్లకు చెందుతాయా లేదా పరోక్షంగా ఒక హుండీ ని ఏర్పాటు చేసి అందులో నిక్షిప్తం చేస్తే ఆలయానికి చెందుతాయా వీటికి లెక్కలు కడుతున్నారా లేదా అనేది తెలియ రావడం లేదు. అధికారులు పాలకమండలి సంయుక్తంగా విడుదల చేసినట్లు ప్రచారం జరుగుతున్న సర్క్యులర్ పై వివాదం నెలకొన్నట్లు తెలుస్తుంది. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అనేది ప్రశ్నార్థకంగా మారింది.

## విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి.

### -విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి



ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 31:
విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గాజులపల్లె గ్రామంలోని మౌలాలి స్వామి జార్తుల సందర్భంగా వైసిపి నాయకులు కొండా మధుసూదన్ రెడ్డితో కలిసి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. విద్యుత్ సరఫరా వల్ల ప్రజలకు ఎటువంటి అపాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

### నంద్యాల లో కాక పుట్టిస్తున్న

# కుల రాజకీయాలు.

### -2024 ఎలక్షన్స్ లో బలిజలు ఎటువైపు.

### -2024 ఎలక్షన్స్ లో శిల్పా మోహన్ రెడ్డి ముఖ్య అనుచరులు సిద్ధం శివరాం, దండే దస్తగిరి ఎటువైపు.




నంద్యాల నియోజకవర్గంలో సామాజిక వర్గాల పరంగా బలిజ కులస్తుల ఓట్లు అధికం. వరుస పెట్టి జరుగుతున్న బలిజ కులస్తుల సమావేశాలు దేనికి సంకేతం. రాజ్యాధికారం దిశగా బలిజలు ఆలోచిస్తున్నారా! నంద్యాల లో బలిజలకు సముచిత స్థానం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న నాయకులు. ఎన్నికల సమయంలో అభయహస్తము, హామీలు ఇచ్చి ఎన్నికల తరువాత మరిచిపోయారు అంటున్న నాయకులు. నంద్యాలలో భూమా కుటుంబము, శిల్ప కుటుంబము తో నడిచిన బలిజలలో ఎవరి వర్గం బలిజలకు సముచిత స్థానం కల్పించిందో అని ఆలోచిస్తున్న బలిజలు. శిల్ప కుటుంబంతో 30 సంవత్సరాల నుంచి నడిచిన బలిజ ముఖ్య నాయకులకు సముచిత స్థానం ఎక్కడ అని ప్రశ్నిస్తున్న బలిజలు. బలిజలలో శిల్పా మోహన్ రెడ్డి ముఖ్య అనుచరులైన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సిద్ధం శివరాం, బలిజ, కాపు సేవా సమితి వ్యవస్థాపకులు, కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరి లకు 2019 ఎలక్షన్ సమయంలో సముచిత స్థానం కల్పిస్తామని ఇచ్చిన మాట ఏమైందని ప్రశ్నిస్తున్న బలిజలు. బై ఎలక్షన్స్ టైం లో ఎన్ని ప్రలోభాలు, ఎన్ని బెదిరింపులకు దిగిన శిల్పా మోహన్ రెడ్డి వెంట నడిచిన సిద్ధం శివరాం, దండే దస్తగిరి. ఇరువురు గత 30 సంవత్సరాల నుంచి శిల్పా మోహన్ రెడ్డికి ముఖ్య అనుచరులుగా, శిల్పా మోహన్ రెడ్డి గెలుపు కోసం, అలాగే వారి తనయుడు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గెలుపు కోసం కష్టపడిన విషయం అందరికీ విధితమే. 2019 ఎలక్షన్స్ టైం లో శిల్పా మోహన్ రెడ్డి అలాగే రవిచంద్ర కిషోర్ రెడ్డి ఇరువురికి పదవి విషయంలో మాట ఇచ్చిన విషయము సన్నిహితుల దగ్గర బయటకు పొక్కినట్లు సమాచారం. ముఖ్యమైన సన్నిహితుల దగ్గర పదవి విషయంలో, పనుల విషయంలో మాట, హామీ ఇచ్చారని గెలిచిన తర్వాత హామీలు మరిచినట్టు ఉన్నారని వాపోయినట్టు సమాచారం. గత కొద్ది

ంలో జు ల నుంచి ఇరువురు కూడా ఒకింత అసంతృప్తికి గురవుతున్నట్టు సమాచారం. శిల్పా మోహన్ రెడ్డి నంద్యాల కు వచ్చిన సమయాలలో కూడా కలవడం లేదని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు. శిల్పా మోహన్ రెడ్డి కుటుంబానికి అనుంగు శిష్యులుగా ఉన్న ఇరువురు 2024 ఎలక్షన్స్ లో ఎటువైపు అని చర్చించుకుంటున్న పార్టీ నాయకులు. సామాజికపరంగా, రాజకీయ పరంగా ఇరువురి నాయకులకు నంద్యాల పట్టణంలో, గ్రామాలలో ఉన్న ఓటు బ్యాంకు ఎటువైపు. 2024 ఎలక్షన్స్ లో కుల రాజకీయ సమీకరణాలు ఎటువైపు వెళ్తాయో అని చూస్తున్న ప్రజలు.

# మద్యం సేవించి వైసీపీ సర్పంచ్ హల్చల్.

### -ఇద్దరు సర్వేయర్ల పై దాడి.

### -సర్పంచ్ తోపాటు ముగ్గురిపై పిర్యాదు.

### -సర్పంచ్ పదవి తొలిగించి, శిక్షించాలని డిమాండ్.






మాట్లాడుతున్న ఉపేంద్ర

ఆంధ్ర ప్రగతి వెలుగోడు జులై 31:
రీ సర్వే విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులపై అర్ధరాత్రి సమయంలో మద్యం సేవించి సర్పంచ్ తన అనుచరులతో వచ్చి దుర్భాష లాడుతూ , దాడి చేసి హల్చల్ సృష్టించిన సంఘటన నంద్యాల జిల్లా మండల కేంద్రమైన వెలుగోడు లో జరిగింది. తహసీల్దార్ నారాయణరెడ్డి , సర్వేయర్ల సంఘము నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఉపేంద్ర ఇచ్చిన సమాచారం మేరకు వెలుగోడు పట్టణంలో ని 4 వ వార్డ్ సచివాలయంలో రీ సర్వ్ కు సంబంధించిన పనులను నలుగురు సర్వేయర్లు ఆదివారం రాత్రి పనులు చేసుకుంటూ ఉండగా , 11 గంటల సమయంలో వెలుగోడు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జైపాల్ , వైస్ ఎంపిపి చికెన్ బాబు , ఎంపిటిసి రాజేష్ , తడికల బాషా అతిగా మద్యం సేవించి వెళ్లారు. సర్పంచ్ పనులు చేసుకుంటున్న సర్వేయర్ల తో ఎవరు మీరు ఇక్కడ ఏమి చేస్తున్నారు అని అధికార దర్పంతో దండించారు. మేము సర్వేయర్ల ము రీ సర్వే పనులు చేసుకుంటున్నామని చెప్పారు. ఇది నా ఆపిసు నా అనుమతి లేకుండా ఎలా పని చేస్తారు అంటూ నానా దుర్భాష లాడారు. సర్పంచ్ చరవాణి ద్వారా తహసీల్దార్ నారాయణరెడ్డి కి కూడా ఫిర్యాదు చేశారు. ఇది నీ ఇల్లు కాదు , ప్రభుత్వ కార్యాలయం రీ సర్వే పనులు చాలా పెండింగ్ ఉన్నాయి. 10 రోజులుగా వారు రాత్రి , పగలు పనిచేస్తున్నారు. వారికి ఆటంకం కల్పించకుండా వెళ్లిపోండి అని తహశీల్దార్ సర్పంచ్ కు నచ్చచెప్పారు. అయినా వినకుండా సర్పంచ్ కు ఉద్యోగులు గౌరవం ఇవ్వడం లేదు. ఏమనుకుంటున్నారు. తమాషా చేస్తున్నారా? అంటూ అబ్దుల్లా పురం గ్రామ సర్వేయర్ ధర్మా నాయక్ , బోయరేవుల గ్రామ సర్వేయర్ శ్రీనివాసులు పై దాడి చేసి కాళ్లతో , చేతులతో తన్నుకున్నారు. అక్కడ ఉన్న మండల సర్వేయర్ ఉపేంద్ర చెప్పిన వినకుండా ,నిన్ను ఒక్క రోజులో లేపేస్తా అంటూ దుర్భాష లాడారు. ఈ విషయం పై స్థానిక పోలీస్టేషన్ లో పిర్యాదు చేశామని , సర్వేయర్ల పై దాడి చేసిన సర్పంచ్ జైపాల్ ను , ఎంపిటిసి లను పదవి నుంచి తొలగించి , కఠినంగా శిక్షించాలని సర్వేయర్ల సంఘము నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఉపేంద్ర డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా పోరాటం చేస్తామన్నారు. ఆత్మకూరు డివిజన్ రెవెన్యూ అధికారి దాస్ కూడా ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం విచారణ చేశారు.

# గ్రామాల్లో సమగ్ర సర్వేపై దృష్టిపెట్టండి

గ్రామీణాభివృద్ధి శాఖ కింద చేపట్టే ఉపాధి కార్యక్రమాలపై నిరంతరం సమీక్ష చేయాలని, ఆ కార్యక్రమాల పనితీరుపై మదింపు చేసేందుకు శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకోవాలని సీఎం అన్నారు. .నివేదికల ఆధారంగా ఆ యూనిట్లు విజయవంతంగా నడిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. స్వయం ఉపాధి కార్యక్రమాల్లో మహిళలకు చేయూతనిచ్చి నడిపిపించడం అన్నది చాలా కీలకమన్నారు. జాతీయ ఉపాధిహామీ పథకంపై సీఎంకు అధికారులు వివరాలందించారు. . జాతీయ ఉపాధిహామీ పథకంలో ఈ ఏడాది లక్ష్యం 24 కోట్ల పనిదినాలు అయితే జులై నాటికి 18.90 కోట్ల పనిదినాలు పూర్తిచేసింది. జాతీయ స్థాయిలో రాష్ట్రం ఉత్తమ పనితీరు కనపరిచిందన్న అధికారులు. మొత్తంగా రూ. 9600 కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం. ఇందులో వేతనాల కింద చేయనున్న ఖర్చు రూ. 3840 కోట్లు కానున్నాయి. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్స్, డిజిటల్ లైబ్రరీల నిర్మాణాలపై సీఎం సమీక్ష. గ్రామ సచివాలయాల భవనాల నిర్మాణం దాదాపుగా కొలిక్కి వచ్చిందని తెలిపిన అధికారులు. సెప్టెంబరు నాటికి సుమారుగా అన్నింటినీ పూర్తిచేస్తామన్న అధికారులు తెలిపారు. మిగిలిన ఆర్బీకేలు, డిజిటల్ లైబ్రరీలు, విలేజ్ క్లినిక్స్ నిర్మాణాలను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం. అర్బన్ ప్రాంతాల్లో కూడా డిజిటల్ లైబ్రరీల నిర్మాణంపై దృష్టిపెట్టాలన్నారు. వీటికి అవసరమైన స్థలాలను ముందుగా గుర్తించాలన్నారు. జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం కింద గ్రామాల్లో సర్వేపైనా సీఎం సమీక్ష. 10,943 గ్రామాల్లో ఇప్పటికే డ్రోన్స్ సర్వే పూర్తి అయిందని అధికారులు తెలిపారు. సర్వే పూర్తయిన తర్వాత ఆయా గ్రామాల్లో భూ హక్కుపత్రాలు ఇస్తున్నామన్న అధికారులు. జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం విశిష్టమైనదన్న సీఎం. ప్రతి గ్రామ సచివాలయంలో సర్వేయర్‌ను నియమించడంవల్ల ఈ ప్రాజెక్టు సజావుగా ముందుకు సాగుతోందన్న సీఎం. అలాగే గ్రామ సచివాలయాల్లో కూడా రిజిస్ట్రేషన్ సేవలు కూడా ప్రారంభించిన ఘనత మన రాష్ట్రానికే దక్కుతుందన్న సీఎం. జగనన్న కాలనీలపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలన్న సీఎం. మౌలిక సదుపాయాలు దగ్గరనుంచి ప్రతి అంశంలోనూ ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్న సీఎం. జగనన్న కాలనీలను ఆహ్లాదంగా, పరిశుభ్రంగా ఉంచేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలన్నారు. లక్షల సంఖ్యలో ఇళ్లు కడుతున్నందున మౌలిక సదుపాయాలు విషయంలో రాజీ పడొద్దన్న సీఎం. అపరిశుభ్రతకు ఈ కాలనీలను నిలయంగా మారకూడదని, అందుకనే కాలనీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టంచేసిన సీఎం. ఈ పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (సెర్ఫ్) పైనా సీఎం సమీక్ష. జులైలో నెలలో ఇచ్చిన పెన్షన్లు 62,99,393. నెలకు పెన్షన్ల రూపేణా విడుదల చేసిన మొత్తం రూ. 1735.36 కోట్లు. వైయస్సార్ ఆసరా కింద మూడేళ్లలో ఇప్పటివరకూ అందించిన మొత్తం రూ. 19,178.17 కోట్లుగా వివరించారు. వైయస్సార్ సున్నావడ్డీ కింద రూ. 4,969.05 కోట్లు. వైయస్సార్ చేయూత కింద
మూడేళ్లలో రూ. 14,129.11కోట్లు. గ్రామీణ ప్రాంతాల్లో 13 లక్షలమందికి జీవనోపాధి కల్పన. వైయస్ఆర్ చేయూత లబ్ధిదారులకు నాలుగేళ్లపాటు ప్రతి ఏటా రూ. 18,750లు ఇస్తున్నామని, మొత్తం రూ. 75వేలు ఇస్తున్నామన్న సీఎం. అర్హత ఉన్న లబ్దిదారునకు వరుసగా నాలుగేళ్లపాటు ప్రభుత్వం అందిస్తున్నందున ఈ డబ్బును మహిళల ఆదాయ మార్గాలను అభివృద్ధి చేయడానికి, స్వయం ఉపాధి కల్పనకు వినియోగించుకు నేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్న సీఎం. బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి.. ఆ డబ్బును చేయూత డబ్బుతో జోడించి వారిలో స్వయం ఉపాధి పెంపొందించే మార్గాలపై దృష్టిపెట్టాలన్న సీఎం. అధికారుల సమగ్ర పర్యవేక్షణ ద్వారానే ఇది సమర్థవంతంగా అమలవుతుందన్న సీఎం. స్వయం సహాయక సంఘాలతో ఏర్పాటు చేసిన మహిళా మార్టులు సమర్థవంతంగా పనిచేస్తున్నాయన్న అధికారులు. ఇప్పటివరకూ 36 మహిళామార్టులు ఏర్పాటు చేశామని అధికారులు అన్నారు. .ఇప్పటివరకూ రూ. 32.44 కోట్లు మహిళా మార్టులు వ్యాపారం చేశాయన్న అధికారులురోజూ రూ. 20.62లక్షల వ్యాపారం జరుగుతోందన్న అధికారులు. స్వయం ఉపాధి పొందుతున్న మహిళలకు జగనన్న తోడు పథకం ప్రయోజనాలుకూడా వర్తింపు చేయాలని సిఎం అన్నారు. ఈమేరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. .మహిళలకు ఇచ్చే రుణాలపై వడ్డీలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్న సీఎం. ఎస్ఎల్బీసీ సమావేశంలో ఇదే అంశంపై పలుమార్లు బ్యాంకులపై ఒత్తిడి తీసుకు వచ్చి స్వయంసహాయ సంఘాలకు ఇచ్చే రుణాలపై వడ్డీ మేజర్ పార్ట్ 9 శాతం వరకూ తగ్గించగలిగామని , ఇప్పుడు స్త్రీనిధి కింద ఇచ్చే రుణాలపై వడ్డీకూడా 9 శాతానికి పరిమితం చేసేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం. మహిళలంతా వాయిస్ లెస్ వర్గానికి చెందినవారని, వారి తరపున అధికారులే గట్టిగా మాట్లాడాలన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై సీఎం జగన్ నిర్వహించిన సమీక్ష సమావేశానికి రాష్ట్ర సీఎస్ కేఎస్ జవహర్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.